
# సింహాసనం



**అప్పటిదాకా** వ్రాసి వ్రాసి ఓమాటు అలా నడుంవాల్చాను.

తలుపు చప్పుడయింది. లేచి వెళ్ళి తీశాను. విశాలాక్షి; చంకలో నాని.

"దారితప్పి వచ్చినట్టున్నారే" అంటూ పిల్లాణ్ణి తీసుకున్నాను.

"మరే! మీ దగ్గరే నేర్చుకోవాలి."

"లోపలికి రండి. ఆయ నింట్లో లేరు. ర్యాలి వెళ్ళేరు. జగన్మోహినిని చూసి స్కెచ్‌లు వేసు కొస్తారుట."

విశాలాక్షి లోపలికి వచ్చింది. కుర్చీలో కూర్చుంది. "మా ఆయన బ్లాకాఫీసుకి వెళ్ళేరు. ఏవిటిది, కథా?" అంది టేబిల్‌మీది కాగితాలు తీసి చూస్తూ.

"అసంపూర్తి కథ. అయినా ఏం కథలో! కల్పన చేతకాదాయె! 'నీ అనుభవాలు వ్రాసేస్తే అవే చక్కని కథలైపోతా'యంటూ రాయన. ప్రోత్సాహానికని ఎరుగుదును. ఆడపుట్టుక మనది. ఎక్కువ అనుభవా లేవీ? ఉన్నవాటినే వ్రాయక తప్పలేదు ఆయనకోసం."

"అయితే ఇవన్నీ మీ అనుభవాలే?" అంది విశాలాక్షి ఆశ్చర్యంగా కాగితాలు చూపిస్తూ.

కొంచెం సిగ్గు పడ్డాను. "పేర్లుమట్టుకు మార్చేను."

"మేము చదవచ్చా?"

మేము! గైడుగారి భార్య కాపాటి అతిశయం ఉండద్దా?

"నేనే చదివి వినిపిస్తాను. ముందు మీరీ కాఫీ తీసుకోండి" అని ఫ్లాస్కులోని కాఫీ గ్లాసులో పోసి ఆవిడ కిచ్చాను.

నానికి స్వీట్సూ, చింపడానికి ఓ పిల్లల బొమ్మల పుస్తకం పడేశాను. ఆట వస్తువులూ, ముద్దు వచ్చే చొక్కాలూ లాగులూ మా ఇంట్లో ఇంకా వెలియలేదు, నా పెళ్ళయి రెండేళ్ళయినా.

సుఖంగా చేరబడి వినడానికి తయారుగా ఉంది విశాలాక్షి.

చదవడం మొదలెట్టాను. "ఇదంతా నా పెళ్ళికి ముందు. జ్ఞాపకం ఉంచుకోండి."

• • •

ఆవేళ ఆదివారం. సముద్రపుఒడ్డుకు బయలు దేరాను. ఎదురుగా ఐరావతంలా ఉన్న దిబ్బ ఎక్కాను. సముద్రాన్ని వెలిగిస్తూ పెద్ద సూర్య బింబం ఎర్రగా అప్పుడే ఉదయిస్తున్నది.

సముద్రంమీద నల్లని పడవలు పందాలు వేసుకుంటూ పోతున్నాయి. ఒడ్డున కూడా బెస్తవాళ్ళ ఉరుకులూ, పరుగులూ చెప్పతరం కాకుండా ఉన్నాయి. పడవలను నీళ్ళలోకి మోసి వదిలేవారు, వలలను పట్టుకు వెళ్ళేవారు, వదిలిన పడవలను కెరటాలమీదికి శక్తితో నడిపేవారు.

ఎర్రటి మొలగుడ్డలు మాత్రం ఉన్న ఆ నల్లటి శరీరాలమధ్య ఓ పడవలో తెల్లదుస్తులు వేసుకున్న ఒక యువకుడు కనిపించాడు.

నిగాగా చూశాను. ఆశ్చర్యపోయాను. ఆయన లాగే ఉన్నాడు. భయపడ్డాను. సముద్రం తెర ఇచ్చింది. ముందరి కాళ్ళకు బందంవేసిన గేదె నడిచినట్టు, ఏతాము లేచినట్టు, పడవలు కెరటాలమీదికి సాగిపోతున్నాయి. పడవ నడిపేవాళ్ళు తమ శక్తినంతా భుజాల్లోకి తెచ్చుకుంటున్నారు.

అతను నాకు ఏమీకాడు. నిజమే. కాని ఒకప్పుడు నా ఆశలను కొన్నిటిని వెలిగించిన మనిషి. చెప్పుడు మాటలు విని నన్ను పోగొట్టుకున్నాడు. అందు కతనిమీద నాకు కోపంలేదు. బాధ పడుతున్నవాళ్ళలోనే ద్వేషం గూడు కట్టుకుంటుంది. ఇప్పుడు నాకు ఏ బాధాలేదు సరిగదా, ఎంతో ఆనందం నిండిఉంది నా జీవితంలో. అందుకే అతన్ని మనస్ఫూర్తిగా క్షమించగలిగాను. జాలిపడ్డాను కూడా.

అలాటి మనిషి రాక్షసిలాటి సముద్రంలోకి వెళ్ళుతూంటే భయం వెయ్యదూ?

కేక వేద్దామా అంటే పడవ చాలా దూరం పోయింది.

నేను నిట్టూర్చి ఒడ్డునఉన్న పడవ నీడలో కూర్చున్నాను. పడమట కొబ్బరి తోటలపై తెలిమబ్బు ఉదయభానుడిని చూసి సిగ్గుపడినట్టు ఎరుపెక్కి కలలు కంటున్నది.

సముద్రం లోలోపలికి కెరటాలమీద ఊగుతూపోయిన అతని పడవలాగే, జ్ఞాపకాలమీద తేలుతూ గతంలోకి పోయింది నా మనస్సు.

పెళ్ళి అంటే ఉరి అని భయపడి ఉద్యోగానికి వస్తే నాలుగురోజుల్లోనే ప్రాణం విసిగిపోయింది.

**రూపం ఏదైనా అందాన్ని ఆస్వాదించి ఆనందించడం అందరికి చేతకాదు. అందంలో అమాయకత్వం ఉంది. అసహాయత ఉంది. ఆనందించగల కొందిమందిలో కోటి రకాలు. అందాన్ని పసిగట్టితే చాలు, పసిపిల్లల్లా పొంగిపోయే అమాయకత్వం మాత్రం మనుషులలో అరుదు. అలాంటి పురుషుడికి వశంకాని స్త్రీ కూడా అరుదే, మరి!**

బడిలో చేరినవాడే మా హెడ్మాస్టరంటే నాకు చికాకు కలిగింది. తతిమ్మా అసిస్టెంట్ల మాట వినద్దనీ, స్కూలు గుట్టు (?) బయటికి పొక్క నివ్వవద్దనీ, తను చెప్పినట్టు నడుచుకోమనీ, నాకు నూరిపోశాడు. అదంతా అనవసరం అనిపించింది నాకు. నేనలాటి వేమీ చెయ్యబోవడంలేదు.

పొరుగూరినుంచి వచ్చిన నన్ను ఎక్కడ భోజనం చేస్తారనయినా అడగలేదు. తర్వాత తర్వాత అతని స్వభావం తెలుసుకొన్నాను. హెడ్‌మాస్టరు సీటులో ఉన్నవాడు అసిస్టెంటును దూరంగా ఉంచుతూ ఉండాలట. ఓ పూట ఆదరించి అన్నం పెడితే, సీటులో ఉన్న తను లోకువై పోతాడు.

ఇలాగే అన్ని విషయాలలోనూ గౌరీపతిగారికి చెక్కుచెదరని అభిప్రాయాలున్నాయి. అనవసరంగా సహోపాధ్యాయులతో మాట్లాడడు. ఊళ్ళో అయినా ఆ షావుకార్లు జానకిరామయ్యా, మాణిక్యం—వీళ్ళతోనూ, దివాణంలోనూ, మేనమామ ( కరణం ) గారింటిలోనూ కనిపిస్తాడంతే.

పాతిక ముప్ఫయ్యేళ్ళవాడు ఉండవలసిన తీరా, అది? తోటకూర కాడలాటి శరీరం. గదుల పెట్టెలా ఇరుకైన మనస్సు. అప్పుడే కళ్ళకింద ముడతలు. నవ్వితే ముసలివాళ్ళ నవ్వులా కాంతి హీనంగా ఉంటుంది.( పై ఆఫీసరు వచ్చి తాను జోక్సు వేశానన్నట్టు గౌరీపతివైపు చూసినప్పటి సందర్భాల్లో తప్ప, నవ్వడు కూడా.)

అధికారం చెలాయించాలనే తత్వం ఆయనది. దానికి కిందివాళ్ళని అణచడం బొమ్మ. కిందా, పైనా భేదం లేకుండా అవసరం వచ్చిన వాళ్ళందరి కాళ్ళూ పట్టుకోవడం బొరుసు. ఈ నాణెంతో గౌరవం కొనబోతే చెల్లదని పారేసి అవమానం ముష్టి వేస్తూంటుంది తరచు లోకం. మరింత కుళ్ళుతూంటా డాయన, దానితో.

మరొక ఉపాధ్యాయుడు ( అంతకంటే నాటకాల్లో వేసే యువకుడని పరిచయంచేస్తే తెలుస్తుంది ) నాగేశ్వరరావు, నారదుడిలా కలహప్రియుడు.

ఒక రోజు ఉదయం మాష్టర్లందరమూ గౌరీపతిగారికంటే ముందువచ్చి కూర్చున్నాము.

"ఏవండీ, హేమలతగారూ? ఆలస్యంగా రాకూడదనీ, ఇక్కడున్న రెండున్నర గంటలూ సీట్లోనుంచి కదలకూడదనీ మీకు ఉపదేశించ లేదూ, మన ప్రధానోపాధ్యాయులు?" అన్నాడు నాగేశ్వరరావు.

ఇది జవాబును ఆశించే ప్రశ్న కాదు. ఆయన చెయ్యబోయే విమర్శకు ఉపోద్ఘాతం లాటిది. కనక నవ్వి ఊరుకున్నాను.

"మనం అంతా క్లాసుల్లోకి వెళ్ళిపోగానే ఈయనగారు ఇంటి కెళ్ళాలి. పిల్లలను ముద్దులాడాలి. మరో డోసు కాఫీ తాగాలి. సంతలో కెళ్ళాలి......" అని చెప్పేస్తున్నాడు నావైపు తిరిగి, వెనక నుంచి గౌరీపతిగారు వస్తున్నది కానుకోక. ఆయన ఈ మాటలు వినిపించుకోనట్టు వచ్చి డ్రాయరుతీసి రిజిస్టర్లు బల్లమీద పడేశాడు.

సంతకాలు పెట్టేసి ఎవరి తీరున వాళ్ళు వచ్చేస్తున్నాము, రిజిస్టర్లూ సుద్ద ముక్కలూ పట్టుకుని.

"నాగేశ్వరరావూ! నీ క్లాసు అటెండెన్సు ఏమీ బాగులేదు."

కులం, ధనం, హోదా వీటిలో ఏ ఒకటయినా ఎదటి మనిషికి ఉన్నట్టు తనకు తోస్తేతప్ప "అండీ" అనకూడదన్నది గౌరీపతి నిశ్చితాభిప్రాయాల్లో మరొకటి.

"ఏం చెయ్యమ?"

"ఆపాటి తెలీకుండానే సెకండరీగ్రేడు అయిపోయే వన్నమాట?"

"మీలాటివారి చేతికింద పని చేస్తూ తెలుసుకోవలసినవి కొన్ని ఉంటాయి."

"ఓహో! ఆ జ్ఞానం ఉంటే చాలు. ప్రోపగాండా చేస్తున్నావా?"

"ఊళ్లో హాకబు చెయ్యండి కావలిస్తే" అని నా పక్కనుంచి విసురుగా వెళ్ళిపోయాడు నాగేశ్వరరావు.

"హుఁ! మళ్ళీ ఈ పని చేసుకోవాలనుంది కాబోలు!" అని అరచేతిలో చూపుడు వేలును మంగలికత్తి నూరుతున్నట్టు రాస్తూ అన్నాడు గౌరీపతి.

నవ్వు దాచుకుంటూ నా క్లాసులోకి వచ్చేశాను. ఒక లోపాన్ని ఎత్తి చూపినంతమాత్రాన సవినయంగా పూర్తిఅయిన సంజాయిషీ చెప్పుకోవాలని హెడ్మాస్టరు ఆశించారు. సూటిగా ఎందు కడగకూడదని అసిస్టెంటు పట్టు. ఇద్దరినీ సానుభూతితో అర్థం చేసుకున్నా, నా జాలి హెడ్మాస్టరి వాటాకే వెళ్ళింది. బాధపడుతున్న దాయనా యె, పాపం!

పోనీ, ఇలా ఎదురు తిరుగుతున్నవాళ్ళ మీదే గౌరీపతి అలాఉంటే మహా బాగే. తన పని తను చేసుకుంటూ సూటిగా మాట్లాడే ధైర్యం ఉన్న వాళ్ళనూ భరించలేడు.

ఒక మధ్యాహ్నం నేనూ, హెడ్మాస్టరూ కూర్చుని మాట్లాడుకుంటున్నాము. ఇంకా క్లాసులు ప్రారంభం కాలేదు.

ప్రభుదాసువచ్చి సంతకం పెడుతూ "రేపు సి. ఎల్. కావాలి" అన్నాడు.

"ఎలాగయ్యా? విజిట్ టైము."

"ఏ టైము అయితేనేం? పనిమీద వెళ్ళడానికి హక్కుని ఉపయోగించుకుంటున్నాము గాని పేకాటాడుకోవడానికి పోయి, వచ్చి ఇక్కడ సంతకం పెట్టబోవడం లేదుగదా?" అన్నాడు బిగ్గరగా చేతులూపుతూ.

ఇదివరకు మిలిటరీలో పనిచేసిన మనిషి ప్రభుదాసు. అన్నీ ఆ అలవాట్లే. కష్టపడి పని చేస్తాడు—ఏ మాట కామాటే చెప్పుకోవాలి. కాని, తన ప్రవర్తన సూటిఅయినదనే ఆత్మవిశ్వాసం (లేక అహంభావమో)తో ఎదటివాళ్ళను తొందరపడి నొప్పిస్తాడు. తాపీగా పని జరుపుకునే నేర్పు లేదు.

"చూస్తున్నారా? ఎందు కిలా రెచ్చిపోతాడితను? ఇప్పుడు నే నేమన్నా సెలవు ఇవ్వనన్నానా?" అన్నారు హెడ్మాస్టరు నావైపు చూసి.

ప్రభుదాసు దాదాపు నా మొహంలో మొహం పెట్టి నాతోనే అంటున్నట్టు ఉద్రేకంగా "ఇవ్వనని ఎలా అంటావు? మిలిటరీ పెన్షన్ డ్రా చెయ్యవలసిన పనా, మరొకటీ మరొకటా? రేపు దాటి కుదరదు గదా?" అని కేకలు వెయ్యసాగాడు.

"పోనీ. ఆ మాట నాతో చెప్పేవా?"

"నువ్వడిగిన దేది?"

ఆ గొడవ వెలిసేసరికి, అరగంట ఆలస్యంగా క్లాసులు ప్రారంభించాము, ఆవేళ. అప్పటికైనా నేను కలగజేసుకుని ప్రభుదాసుకు నచ్చజెప్పబట్టి.

స్వగ్రామం. పొయ్యిదగ్గర ఆకుమడిలా ఇంటి ఎదటే స్కూలు. కరణంగారి మేనల్లుడు. పిల్లిమీద ఎలకనూ, ఎలకమీద పిల్లినీ ఎక్కించగల తండ్రి బతికి ఉన్నాడు. దివాణంలో రాజులంతా తమ కుక్కల్లా ఈయనను చేరదీసి దువ్వుతారు. ఇన్ని అనుకూలాలు ఉండీ, ఒక చిన్న స్కూలును నడపలేకపోతున్నాడంటే, ప్చ్! పాపం!

గౌరీపతికి గృహ జీవితంలోనూ ఆనందం ఉన్నట్టు కనపడదు. మగపిల్లలంటే అవస్థపడుతుంది ఆయన భార్య. ఇద్దరు ఆడపిల్లలు కలిగాక, ఇంకా పిల్లలు పుడుతూంటే తన ఆరోగ్యం పాడయిపోతుందనే వెర్రి భ్రమలో పడ్డాడుట ఆయన. వద్దని పోరుతున్నా వినక వెళ్ళి ఆపరేషను చేయించేసుకున్నాడట, ఆడదాని మాట విని బాగుపడ్డ దెవడు అంటూ పైగా.

నా దగ్గర వెళ్ళబోసుకుని కంట తడిపెట్టిందా ఇల్లాలు.

## రుద్రాభట్ల జయలక్ష్మి

చనువువల్ల వచ్చే అవజ్ఞను తప్పించుకునేందుకూ, గౌరవం నిలబెట్టుకునేందుకూ తన జీవితంలో మిక్కిలి విలువయినదాన్ని పోగొట్టుకున్నాడాయన—అమృతంలాటి స్నేహాన్ని!

ఆ అబద్ధపు విలువనైనా పొందలేకపోయాడు. ఈ ఒక్క గ్రహింపువల్ల నాకాయన చర్యలన్నీ ఆయన కోణంనుంచి చూస్తే సరిగానే కనిపించేవి. రాను రాను నాకాయనమీద జాలి ఎక్కువైంది. తగువులలో నేనాయన పక్షమే ఉంటూ, ఆయన ఉద్దేశాలకు వ్యాఖ్యానం చెబుతూండేదాన్ని. ఇది నాగేశ్వర్రావుకు కిట్టేది కాదు. "మీ కన్నా ఈ విషయంలో ఆ రమణమూర్తిగారు నయం" అన్నాడు నాతో.

రమణమూర్తిగారు తల వంచుకుని పని చేసుకుని తన దారిని తను పోయే మనిషి. కథలూ, అవీ వ్రాస్తూంటారట. ఆయనతో నాకు పరిచయం తక్కువ.

హెడ్మాస్టరు ఆయనమీద నా దగ్గర చాలా సార్లు విసుక్కున్నారు. "గోడమీద పిల్లిలాటివాడు. ఎటూ తేలడు" అంటారు. హెడ్మాస్టరూ, ఒక అసిస్టెంటూ పడుతున్న తగాదాలో ఎటూ కలగజేసుకోకుండా ఉన్న అసిస్టెంటు పాటివాణ్ణే సమర్థిస్తున్నట్టని గౌరీపతి అభిప్రాయం.

అలాగే కనిపిస్తుంది మరి.

నేనొకసారి రమణమూర్తిగారి క్లాసులోకి వెళ్ళి "మీ తటస్థవిధానం ఏం బాగులేదండీ. మనది మంచి చెడ్డలమధ్య తాటస్థ్యం కాకూడదని కదా, నెహ్రూగారు అన్నారు?" అన్నాను నవ్వుతూ.

"ఇంతకీ ఎవరు చెడ్డ అంటారు?" అన్నారాయన అమాయకంగా చూస్తూ.

"అసిస్టెంట్లు."

"ఏమో మరి. ఇప్పుడే నాగేశ్వర్రావుగారు వచ్చి సరిగ్గా దీనికి వ్యతిరేకమైన మాట చెప్పి వెళ్ళారు. మంచి చెడ్డల గురించి మీ కందరికీ నిశ్చితంగా తెలుసు. కాని రచయితని కావడంవల్ల కాబోలు, అన్నీ సందేహాలే నాకు" అన్నాడాయన.

ఆశ్చర్యపోయాను, ఆయన చిత్తశుద్ధి గ్రహించి.

వేసవి సెలవు లిచ్చే ముందు ఒక శనివారం నాడు స్కూల్ రి—ఓపెనింగ్ డే నిర్ణయించారు గౌరీపతి.

ఆఖరి రోజున నాగేశ్వర్రావు "ఆ స్టాపార్డరు చూడండి. శనివారంవరకూ సెలవులని లిస్టులో ఉంది. అంటే ఎప్పుడు పెట్టాలి బడి? సోమవారం. అవునా? తనకి గుమ్మంలోనే కొంప. మీరూ, నేనూ దగ్గరవాళ్ళమే గనక ఫర్వాలేదు. పంద మైళ్ళనుంచి రావలసిన రమణమూర్తిగారిని ఇబ్బంది పెట్టాలనే కదా, ఇలా చేశాడీయన?" అన్నాడు.

నీవు బాధపడుతున్నావని నీ చెవినిల్లు కట్టుకుని పోరి, నిన్ను ముందుకుతోసి తన ప్రయోజనాలను సాధించుకోవాలనే గడుసుతనం నాగేశ్వర్రావుది. రాజకీయవేత్త కావలసినవాడు.

"ఒక రోజు ముందువచ్చి స్కూలునీ, హాజరునీ చక్కదిద్దుకోవడానికని అనుకోరాదూ?"

"ఇష్టం ఉన్నవాళ్ళయితే సరి" అన్నాడు.

అప్పుడతను చూసిన చూపు దుర్ముకునంలా తోచింది.

సెలవుల్లో నాకు పెళ్ళివారు వచ్చారు. సిగ్గు బరువుతో రెప్పలు ఎత్తలేకపోయాను. కాని ఆ కాస్త చూపులోనే అతను అందగాడే అని తోచింది. పురుషలక్షణం కదా అని మాత్రమే ఉద్యోగం చేసేపాటి ఆస్తి ఉన్నవాడుట.

జాతకాలు చూసుకున్నారు. తాంబూలాలు పుచ్చుకోవడం, ముహూర్తం పెట్టడం తరువాయి. అంతా నిశ్చయమైనట్టే అనుకున్నారు. ఉద్యోగంతో విసుగెత్తిన నాకు రాబోయే వైవాహిక జీవితం కలలు రేకెత్తించింది.

సెలవులు అలా గడిచాయి.

శనివారంనాడు అంతా వచ్చాము, ఒక్క రమణడడగండి."

అదృష్టవశాత్తూ ఆ రోజు ఏ ఆఫీసరూ రాలేదు.

ఇక సోమవారంనాడు అయిదు నిమిషాలు ఆలస్యం అయింది నేను వెళ్ళడం. సంతకం పెడుతూ "రమణమూర్తిగారు వచ్చేరా?" అన్నాను.

"ఆ ఉద్ధరించేడు."


"ఏమంటారు?"

"అనడం కూడానా? లార్డులా సంతకం పెట్టేసి వెళ్ళిపోయేడు" అన్నాడు గౌరీపతి ఎర్రబడిన మొగంతో.

"ఉండండి. నేను కనుక్కుని తీసుకొస్తానిక్కడికి" అన్నాను.

హెడ్మాస్టరు ఊరుకున్నాడు. ఆయన రాజీకి సుముఖుడు. అయితే ఆ సీట్లో ఉన్నవాడు అది పైకి అనకూడదు.

పిల్లలకేదో పని అప్పజెప్పి తల వంచుకుని



రామేశ్వరం దేవాలయంలో ఫోటో—డి. వి. ఎస్. మూర్తి (అర్గపూర్)

మూర్తిగారు తప్ప. ఆశ్చర్యపోయారు హెడ్మాస్టరు. చెమటలు పట్టేశాయి. ఆవేళల్లా నా చుట్టూ పదిసార్లు తిరిగాడు తండ్రి కొడతాడనే భయంతో తల్లి కొంగు పట్టుకు తిరిగే పిల్లవాడిలా.

"చూడండి, ఈ సీటు ఎంత ప్రమాదకరమైందో! అతను రాలేదు. గైరుహాజరు రిపోర్టు పంపాలి. పంపితే పాటి టీచరుకి అపకారం జరిగిపోతుంది. పంపకపోతే ఈ పూట ఏ ఆఫీసరయినా వస్తే నా కొంప మునిగిపోతుంది" అన్నాడు.

రమణారావుగారికి అపకారం జరుగుతుందనే భయంకంటే తానే గొడవల్లో పడతాననే భయం గౌరీపతికి ఎక్కువగా ఉన్నట్టు స్పష్టమే.

ఓమూల నాగేశ్వర్రావు చిందులు తొక్కుతున్నాడు. "వ్యక్తిగత ద్వేషాలతో ప్రతి అసిస్టెంటునీ ఏడిపించడానికి ఇతను ఇలాటి పనులు చేస్తున్నాడని నేను ఆఫీసరు ముందు రుజావుచేసి ఇతన్ని శంకరగిరి మన్యాలు పట్టించకపోతే అప్పు

కూర్చున్నారు రమణమూర్తిగారు.

"ఏమండీ, ఎప్పుడు రావడం? ఇంటి దగ్గరంతా కులాసా?"

తలెత్తారు. మొగం చూస్తే జాలేసింది.

"ఇలారండి, ఓమాటు. హెడ్మాస్టరు పిలుస్తున్నారు." ఆయన్ను నా వెంట తీసుకువచ్చాను.

"ఏం ఇలా వచ్చేరు?" అన్నారు హెడ్మాస్టరు ఏమీ తెలియనట్టు.


"పిలిచేరుట" అని నావైపు తిరిగి అమాయకంగా చూశారు రమణమూర్తిగారు.


నేను హెడ్మాస్టరివైపు సాభిప్రాయంగా చూశాను.

ఆయన స్టాఫ్ ఆర్డరు పుస్తకం తీశాడు.

"ఈ సంతకం మీదేనా?" అన్నాడు ఒక చోట వేలుపెట్టి చూపిస్తూ.

కొంచెం వంగిచూసి "వాదే" అన్నారు రమణ




# సింహాసనం

మూర్తిగారి

"స్టాఫ్ ఆర్డరు చదివేరా?"

"సంతకం పెట్టేను గనక, చదివే ఉండాలి."

"ఓహో! అది కూడా జ్ఞాపకం లేదన్నమాట. పోనీ మొన్న రీ—ఓపెనింగ్ డే అని తెలుసునా?"

"ఇక్కడికి వచ్చాకే తెలిసింది."

గౌరీపతి ఓర్పుముపులుముకుంటున్నాడు.

"రీ—ఓపెనింగ్ డేనాడు హాజరు కాకపోవడం వల్ల ఎంత అనర్థమో ఎరుగుదురా?"

"సెలవుల జీతం రాదని విన్నాను." తనకు సంబంధంలేని పేపరు వార్తలా చెప్పారు.

"అవున్లెండి. ఈ జీతం మీకో లెక్కలోది కాదు. బాధపడరు."

"అయ్యో. బాధపడకపోవడం ఏమిటి?" అంటూ నావైపు తిరిగి కాలవలో బంతి పడిపోయిందని ఒక్క మొహంవేసి అమ్మదగ్గరకు వచ్చిన కుర్రాడిలా "ఇవాళ ఉదయం ఎంత బాధ పడ్డానండీ! నాకోసం కాదు. నా జీతంమీద ఆధారపడ్డవాళ్ళకోసం" అన్నారు.

కడుపులో చెయ్యిపెట్టి దేవినట్లయింది.

హెడ్మాస్టారి కేమనాలో తోచలేదు.

రమణమూర్తిగారింకా అదే ఆలోచిస్తున్నట్టు అన్నారు: "సాటి మానవులకోసం—తన వాళ్ళు కానివ్వండి, పైవాళ్ళు కానివ్వండి—కన్నీళ్ళు కార్చని మనిషి మనిషి కాడు."

గౌరీపతీ, నేనూ ఒకరి మొహాలు ఒకరు చూసుకున్నాము.

"సర్వీస్ బ్రేకవుతుంది, తెలుసా?"

"స్థిరత్వం లేనివాణ్ణి. బ్రేకు లేకుండా నా జీవితంలో ఏది సాగుతుంది?"

గౌరీపతి ఓర్పు కైలాసానికి పోయింది. దిగ్గున లేచాడు. డ్రాయరులాగి టేబిల్‌మీద ఒక కాగితం పడేశాడు.

"ఈ గైరుహాజరురిపోర్టు మొన్న పంపెయ్యకుండా ఆపేనంటే ఎందుకంటారు?" అని అడిగి ఇదివరలో ప్రశ్నలకు తనకుకావలసిన జవాబులు రాబట్టుకోవడంలో విఫలుడు కావడం వల్ల "సాటి టీచరుకు అపకారం జరగకూడదని. అంతేనా? పంపలేకంటారా?" అని తన ఉపకార బుద్ధిమీద ఒక దీర్ఘోపన్యాసం ఇచ్చుకున్నాడు. "అది కొంచెం గమనించుకోవాలి" అని ముగించాడు.

తీవ్రత హెచ్చించి తర్వాత రోగాన్ని చప్పగా కుదిర్చే హోమియోపతీ వైద్యుడిలాటివాడు గౌరీపతి. సహోపాధ్యాయుడికి ఇబ్బంది కలిగే పరిస్థితిని సృష్టించి; తర్వాత దానినుంచి అతన్ని తానే గట్టెక్కిస్తున్నట్టు పోజు పెడతాడు—వారి కృతజ్ఞతా, అణకువా పొందాలని.

"ఇలా రండి మాస్టారూ!" అని రమణమూర్తిగారిని నా గదిలోకి తీసుకువచ్చాను.

"మీరు తనతో ఏం చెప్పాలని హెడ్మాస్టరు అనుకుంటున్నారో అవి తప్ప మిగతావన్నీ చెబుతున్నారు మీరు."

అయోమయంగా చూశారు రమణమూర్తి గారు. స్పష్టంగా చెప్పాలి ఈయనకు—అనుకున్నాను.

"రీ—ఓపెనింగ్ డే నాడు హాజరు కాకపోవడం తప్పని మీరు ఒప్పుకోవాలి."

"ఒప్పుకోక ఇప్పు ఏం చేశాను?"

"ఏం చెయ్యలేదనే! సంజాయిషీ చెప్పుకున్నారా?"

"చెప్పేశానుగా, మరిచిపోయానని?"

"మరిచిపోయానంటే కుదురుతుందా?" అన్నాను కోపంగా. ఆ అధికారం ఎక్కణ్నుంచి వచ్చిందో నాకు తలుచుకుంటే ఇప్పటికీ ఆశ్చర్యంగా ఉంది.

"మరేం చెయ్యమన్నారు, చెప్పండి?" అన్నారు మూర్తి గారు దీనంగా.

జాలివేసింది. "ఆ గైరుహాజరు రిపోర్టు పంపవద్దని చెప్పండి."

"చెబితే ఆపుతారా?"

"ఆపుతారు."

"ఏమో. తను జీవితంలో ఆనందం ఎరగని వారికి ఇతరులపై అసూయ, ద్వేషం పెరుగుతాయి. హెడ్మాస్టరి జీవితంలో ఆనందంలేదు."

"అబ్బబ్బ! నాతో అన్నారండీ!" అని వాలిక కరుచుకున్నాను.

ఆశ్చర్యపోయారు మూర్తిగారు. "మీతో అన్నారా? మరి ఆపే ఉద్దేశం ఉన్నవారికి నేను మళ్ళీ చెప్పడం ఎందుకూ? మాటల దండుగ!"

"అయ్యో, ఇది రచన కాదు, మాటల పొదుపు పాటించడానికి. లోక వ్యవహారం. ష్!" అంటూ కణతలు పట్టుకుని కుర్చీలో కూలబడ్డాను.

ఆయన చాలా బాధపడ్డారు. "క్షమించండి మాస్టారూ. మిమ్మల్ని విసిగిస్తున్నాను. ఇలాటి తికమక వ్యవహారాలలో బొత్తిగా అనుభవంలేదు నాకు."

కరిగిపోయాను. "మరి నేను చెప్పినట్టు చెయ్యకూడదా మాస్టారూ?"

"తప్పకుండా చేస్తాను. చెప్పండి."

"ఆయన దగ్గరికి వెళ్ళి ఇలా చెప్పండి: అయ్యా,ఏదో పొరపాటైంది—"

"అయ్యా,ఏదో పొరపాటైంది—"

"ఇంకా ఉంది."

"అబ్బెబ్బె! ఇక ఉండదు పొరపాటు" అని కంగారు పడ్డారు.

నవ్వు వచ్చేసింది.

"పొరపాటు కాదు. చెప్పవలసిందింకా ఉందంటున్నాను. అప్పు డేదో పనిలో మీ స్టాఫ్వర్కరు పాఠం చదవలేదూ—"

"అప్పు డేదో—"

వొరువొక్కుకున్నారు ఆయన.

"వినండి. పంతకం పెట్టేశాను. ఇంత వరకూ మీరు నామీద అభిమానం చూపిస్తూ వచ్చేరూ—"

"అబద్ధం ఒహటూ పైగా?"

"అదుగో!" అని కోపంగా చూశాను.

"ఆఁ! ఆఁ! చెబుతాను."

"—చూపిస్తూ వచ్చేరు. అలాగే ఇహముందు కూడా—"అని ఇక ఆటంకం లేకపోవడంవల్ల పాఠం సాగించాను.

అంతా విని, రమణమూర్తిగారు "అయ్యా, ఏదో పొరపాటైంది. అప్పుడేదో పనిలో ఉండి—" అని మళ్ళీ నాకు ఒప్పగించారు. "అంతేనా?"

"అంతే."

ఆయన సంతోషంగా హెడ్మాస్టరి గదిలోకి వెళ్ళిపోయారు, ట్యూషన్ బాధ వదిలిన తర్వాత పరిగెట్టే కుర్రాడిలాగ.

నేనూ వెంట వెళ్ళాను.

"అయ్యా! ఏదో పొరపాటైంది...." అని సరిగ్గా నేను చెప్పిన ముక్కలే చదివేస్తున్నారు రమణమూర్తిగారు. కన్నీళ్ళు ఎలా ఆగేయో అప్పుడు నాకు.

* * * *

కన్నీటి పొర అడ్డురావడంవల్ల ఆగాను. కళ్ళు తుడుచుకుంటూ "పై వాక్యాలు వ్రాసినప్పుడూ ఇంతేనండీ! అనుభవంకంటె జ్ఞాపకం గొప్పది" అన్నాను.

జుట్టు నొప్పెట్టింది. మెళ్ళో గొలుసును జడతో చిక్కుపెట్టేసి పీకుతున్నాడు వాని, నా వీపుమీదికి ఎక్కి.

"కొంటె వెధవ" అని నవ్వుతూ విశాలాక్షి కొడుకు చిన్ని వేళ్ళనుంచి నా తలవెంట్రుకలను తప్పించి చంక కెత్తుకుంది.

జడ సరిచేసుకుంటూ "ఇలా చిక్కులు పెట్టడం పిల్లల స్వభావం" అన్నాను.

"ఆ స్కూల్లో పెద్దలో?"

"ఎదగని పెద్దలు వాళ్ళు. పిల్లలతో సమానం."

"ఆఁ! ఆఁ! చదవండి మరి!" అని పిల్లవాణ్ణి ఒళ్ళో పెట్టుకొని కుర్చీలో కూర్చుంది విశాలాక్షి., వాని పాలకోసం పైట లాగుతున్నాడు. పాలిస్తూ సావధానంగా వినసాగింది విశాలాక్షి.

* * * *

చేయవలసిన పని కాస్తా రమణమూర్తిగారి చేత చేయించారు హెడ్మాస్టరు. పుస్తె కట్టించినంత యత్నం అయింది.

"నాగేశ్వర్రావు ఈ విషయం ఆఫీసుకు ఈడుతాడేమో! అతన్ని కాస్త—" అని బలాన్ని కూడగట్టుకునే మంత్రం ఉపదేశించబోయారు గౌరీపతి.

"అక్కర్లేదు. మీమీద సాధించడానికి ఒక కుటుంబానికి హాని కలిగేదారిని తొక్కలేరు నాగేశ్వర్రావు. నాకు మానవత్వంలో విశ్వాసం ఉంది" అని తన క్లాసులోకి వెళ్ళిపోయారు మూర్తిగారు.



ఆరోగ్య అనారోగ్య పరిస్థితులలో మహిళలు ఆధారపడునది
లోధ్ర
ఆరోగ్య సౌభాగ్యములకు
65 సంవత్సరముల పైగా ప్రసిద్ధి నొందినది

కేసరి కుటీరం (ప్రైవేట్) లిమిటెడ్ రాయపేట, మద్రాసు-14
సీతారామ జనరల్ స్టోర్సు (ఏజన్సీస్)

# శుభవార్త

డాక్టర్లకు సాధ్యంగాక వదలివేయబడిన అన్ని వ్యాధులకు చికిత్స చేయబడును.

మధుమేహము, రక్తపు పోటు, కుష్ఠు, బొల్లి, కేన్సర్, క్షయ, సంతానము లేనివారు గూడ శ్రీ యోగిగారి చికిత్సవలన సంపూర్ణ ఫలమును బడయగలరు.

కావలసినవారికి కాయకల్ప చికిత్స చేయబడును. ఈ చికిత్సవల దేహములో వున్న వ్యాధులు తొలగిపోవుటయేగాక నూతన యవ్వనము కలుగును. వివరములు కోరువారు ఒక రూపాయి పంపవలయును.

శ్రీ యోగాశ్రమము,
పి. ఓ. పెదవాల్తేరు, విశాఖపట్టణము

మొగం గంటుపెట్టుకుని కూర్చున్నారు గౌరీపతి. ఆయన గంటుకు మందు రాయాలని "పట్టి అమాయకులండీ రమణమూర్తిగారు" అన్నాను.

"నిజమే. కాని, ఆ మాట లెలా ఉంటాయో చూడండి. పోనీ మనంతట మనమే సంతకం పెట్టమంటే చేతగానితనం అనిపించుకుంటుంది. ఈ సీట్లో ఉన్నతర్వాత—" అని చెప్పసాగాడు.

"మాస్టారండీ! కొట్టుకుంటున్నారండీ!" అని పరిగెట్టుకువచ్చాడు నా క్లాసు లీడరు.

లేచాను.

నాగేశ్వరరావు గదిదగ్గర.

"చాలా మంచావిడండీ. హేమలతగారు చెప్పక పోతే నా పని...."

"పాపం ఆదంతా మీమీద దయే అనుకుంటు న్నారు కాబోలు! ఆ గోల్డెన్ క్రీపర్‌కి మన ప్రధానోపాధ్యాయులవారిమీద అవ్యాజానురాగం—" అంటున్నాడు నాగేశ్వరరావు.

అసహ్యం, పాలవంటి రమణమూర్తిగారి మనస్సును విరిచేస్తున్నాడనే నా బాధ, నా స్థితికి దుఃఖం—ఇవీ ఆ పూట పిల్లల్ని బాదాయి.

కుర్చీలో కూర్చుని కాస్త మనస్సును కుదుట పరుచుకుని ఆలోచించాను.

మేము ఉంటున్న ఇల్లుగల ఆవిడకు ముగ్గురు కొడుకులు. పెద్ద ఆతను శుద్ధ అమాయకుడు. రెండవ ఆతను దుర్బలుడు, పంత గొట్టు. ఆ ఇద్దరినీ సరిగా చూసి తనను వదిలేస్తూ ఉందనే భ్రమలో మూడవవాడు తల్లినే పట్టుకుని నానా మాటలతో తిడతాడు.

రమణమూర్తిగారు, గౌరీపతి, నాగేశ్వరరావుల మధ్య నా స్థితి తలుచుకుంటే, ఆ ఇల్లాలు జ్ఞాపకం వచ్చింది. వెంటనే ఆ పోలికకు నవ్వు వచ్చింది. అంత పెద్దదాన్నయ్యానా, మొన్న మొన్న వోణీ మార్చి చీర కడుతున్న నేను?

నా నవ్వు చూసి కాబోలు, అంతవరకూ బిక్క మొహాలు వేసుకు కూర్చున్న పిల్లల్లో సంచలనం కలిగింది.

పాఠం మొదలెట్టాను. ధైర్యంగా మనసు చెప్పిన తోవంట ముందుకు నడుస్తున్నాను.

ఒకనాడురాత్రి రమ్మన్నాడు హెడ్‌మాస్టరు, రివైజ్డు స్కేల్సు ప్రకారం బకాయి బిల్లులు తయారు చెయ్యడానికి. వెళ్ళాను. ఇంకెవరూ లేరు.

"ఈ సీట్లో ఒక్కొక్క అసిస్టెంటునీ ఒక్కొక్క రోజు కూర్చోబెట్టి పని చేయిస్తే తెలుస్తుంది" అని వినుక్కుంటూ కాగితాలు తీశాడు.

మాటిగా కనిపిస్తున్న ఫలితాన్ని డొంక తిరుగుడుగా కట్టి చూపించవలసి వచ్చేసరికి చాలా రాత్రయింది. ఈ లెక్కలూ, గౌరీపతీ నాకు ఒక్కలాగే కనిపించారు.

పని పూర్తయేలోపున రెండుసార్లు పాలుతాగి పెట్టేడు సిగరెట్లు కాల్చాడాయన.

మేము లేవబోతూంటే పై రేకులమీద రాళ్ళు పడ్డాయి. ఎవరో పోకిరీ కుర్రాళ్ళు అవతల లేవిడీ కొడుతున్నారు. గౌరీపతి మొహం కందిపోయింది. వణుకుతున్నాడు. నేనే లేని బింకం చూపిస్తూ "రండి" అని ముందుకు నడిచాను.

"పాలేరు వస్తాడు. ఉండండి."

"అక్కర్లేదు. ఒక్కర్తినీ వెళ్ళగలను."

అమ్మ నాకోసం గుమ్మంలో కొంగు పరుచుకుని నడుంవాల్చి ఎదురు చూస్తూ ఉంది.

"పడుకోలేదేం, అమ్మా?" అన్నాను విబ్బరాన్ని తెచ్చిపెట్టుకుంటూ.

"ఏం పడక, తల్లీ, అమ్మలక్కలు కాకుల్లా పొడుచుకు తింటూంటే, ఆ మూడు ముళ్ళూ పడేదాకా ఇంతే నేను."

లోపల ఒత్తిడితో సోడాకాయలా ఉన్నాను. నోరు విప్పితే కంయ్యుమని అమ్మ మనసు గాయపరుస్తానేమో అన్న భయంతో మౌనంగా వెళ్ళి మంచంమీద పడుకున్నాను.

దుఃఖం, భవిష్యత్తు గురించి భయం—ఇవీ ఆ రాత్రి నిద్ర నా దగ్గరకు రాకుండా కాపలా కాసిన పిశాచాలు.

భయపడినట్టే అయింది. తమ సంబంధం ఆశ వదులుకోమని ఓ కార్డుముక్క వ్రాసి పడేశారు.

ఆ సంగతి విని మా హెడ్మాస్టారు ఆలోచనలో పడ్డారు.

ఆ ఆలోచన ఏమిటో తర్వాత తెలిసింది నా చేతికి శుభలేఖ ఇచ్చిననాడు. పెళ్ళి ఆయన చెల్లెలికి. నన్ను చూసుకుని వెళ్ళినాయనే వరుడు.

పరోపకార పారీణు లెవరో వెళ్ళి నా గుణం మంచిది కాదని నూరిపోశారట ఆయనకు. తర్వాత మా హెడ్మాస్టారు వెళ్ళి పిల్ల నిస్తానంటే కట్న కానుకలూ అవీ జాగ్రత్తగా మాట్లాడుకుని ఒప్పుకున్నారట. నేను దిగులుతో కుంగిపోయాను. మనుషులమధ్య మసలడం కష్టంగా ఉంది. ఉద్యోగం చెయ్యక గడవదు. సింగిల్ టీచరు స్కూలుకు నన్ను బదిలీ చెయ్యమని కోరుతూ హెడ్‌మాస్టరు ద్వారా దరఖాస్తు చేసుకున్నాను.

"అదీ ఒకందుకు మంచిదేలెండి. ఈ అవాదు వచ్చిన దగ్గరినుంచీ ఈ సీట్లో కూర్చున్న నాకు ఎలా ఉందంటే—"

బ్లాకువారు దయచేయించిన ఆ కొయ్య కుర్చీని మొదటిసారిగా నిఘాగా చూశాను. ఆ కొయ్యమీది చారల్లో నాకు మనిషి ఆకారం తోచింది—పిల్లలకు మేఘాల్లో, పొకుడుల్లో, విరిగిన అప్పడాల్లో ఆకారాలు కనిపించినట్టు.

ఎండ చుర్రుమనిపించింది.

పడవనీడ చిక్కింది.

సముద్రంమీద వెండి కురిపిస్తున్నాడు సూర్యుడు.

దిబ్బ ఎక్కాను.


# పాదాలలో ఆనెలు

పాదాలలో ఆనెలు, కండలు పెరిగి, వ్రేళ్ళు పాతుకపోయి పాదము నేలపై బెట్టలేక రాళ్ళు తగిలిన త్రుళ్ళిపడువారు పైపూతగ వాడినచో వ్రేళ్ళతో సహా మాయంచేయగల సంజీవి నెల పోస్టు ఖర్చులతో రు. 5-50 న. పై.

కొక్కోకము చిత్రపటములుగలదిరు. 1-50

తెలుగు హిందీ స్వయంశిక్ష రు. 4-50

తెలుగు అంగ భాషాబోధిని రు. 5-00

పోస్టు ఖర్చుల ప్రత్యేకము.

ప్రభ అండ్ కో

8, మలయపెరుమాళ్ వీధి, మద్రాసు-1

అన్ని వేళలయందు అందరూ

## ఆంబ్రోసియా వారి



పళ్ళరస పానీయములు

1. డ్రింకాల్ (ద్రాక్ష, నిమ్మ, టొమాటో అనాస, ఆపిల్ పళ్ళరసములు కలది)
2. ద్రాక్షరసం
3. నిమ్మరసం
4. అనాసరసం
5. మామిడిపళ్ళరసం
6. నారింజపళ్ళరసం

## సిరప్‌లు

1. ద్రాక్ష 2. ఆరంజ్ 3. రోజ్ 4. అనాస 5. రాస్‌బెర్రీ 6. సరస్‌పరిల్లా (సుగంధి) వాడండి!

అన్నిటికీ మంచిది; అందరికీ మంచిది

తయారుచేయువారు.

## ఆంబ్రోసియా

క్యానింగ్ ఎంటర్‌ప్రైసెస్.

పోష్టుబాక్స్‌నెం543::విజయవాడ::3


సోల్ డిస్ట్రిబ్యూటర్లు:

ఏ. ఎల్. సౌత్ఇండియా ట్రేడింగ్ కంపెనీ.

కె.బి.మంగారాం కంపెనీకి డిస్ట్రిబ్యూటర్లు

శివాలయం వీధి, విజయవాడ-1.

SUVARNA




# సింహాసనం

దూరంగా ఆయన కూర్చున్న పడవ ఒడ్డుకు వస్తూ కనిపించింది.

* * * *

"స్! వెధవన్న! కడుపు నిండిపోయినట్టుంది, కరుస్తున్నాడు."

తలెత్తాను. పిల్లవాణ్ణి బుజంమీద పడుకో బెట్టుకుని జాకెట్టు గుండీలు పెట్టుకుంటున్నది విశాలాక్షి. నోరును కానీ అంతచేసి ఆవలించాడు నాని.

"ఇలా పడుకోబెట్టండి" అన్నాను మంచం కొసకు నేను వచ్చి కాళీ ఇస్తూ.

నానిని బోర్లా పడుకోబెట్టి జోకొడుతున్నది.

"అవునూ, మీ రింతవరకూ వ్రాసినవి ఆ పడవ దగ్గర మీరు కూర్చుని ఉండగా వచ్చిన జ్ఞాపకాలు గదూ? స్మృతులు వ్రాయడం మీ కింకా సరిగా పట్టుబడలే దనిపిస్తూంది. అన్ని వివరాలూ, సంభాషణలూ ఉండవు, జ్ఞాపకాలు చెప్పడంలో. ఓ క్రమమూ ఉండదు" అంది విశాలాక్షి.

సూచన చెయ్యగలిగినంత శ్రద్ధగా విన్నందుకు సంతోషించాను. దాన్ని వ్యక్తంచేసి సరిదిద్దుతా నని చెప్పి "ఇంకేం తప్పులున్నాయి?" అనడిగాను.

"తప్పులు కావుకాని, ఓ సందేహం ఉంది. ఒక్క రమణమూర్తిగారిని తప్ప మిగతా వాళ్ళని ఎప్పుడూ బహువచనంలోనే పేర్కొ లేదెందుచేత?"

"మిగతావాళ్ళమీద నా గౌరవం స్థిరంగా లేదు. అందుకు తగ్గట్టే భాష కూడా మారింది."

"బాగుంది. చదివెయ్యండి వేగిరం. ఆయన కూర్చున్న పడవ ఒడ్డుకు వస్తున్నది. ఇంతకూ ఆయన, మిమ్మల్ని చూసుకోవడానికి వచ్చి తర్వాత మీ హెడ్మాస్టారి చెల్లెలను పెళ్ళాడినాయనేనా?"

"కారు—వినండి మరి!"

* * *

నామేని కాంతిలో కలిసిపోయిన పచ్చని సిల్కు చీర గాలి జోరువల్ల వెనక్కు ఎగురుతూ ఒంటికి అంటి పెట్టుకుని ఉంది.

ఆయన దిగారు. లాల్చీ పక్కజేబును తల్ల కిందులుచేసి ఆడించి డబ్బులుతీసి పడవవాడి చేతిలో పోశారు. ఆ వాలకం చూస్తూంటే మిగిలిన డబ్బులన్నీ ఇచ్చేసినట్టు కనబడు తుంది.

దిబ్బ! ఎక్కుతూంటే ఆయన కారేమో అని అనుమానం తగిలింది. చేతిలో పుస్తకం ఒక టుంది.

"అబ్బ! మీరెవరోగాని, దూరంనుంచిచూస్తూ నగ్నస్త్రీ తాలూకు అపరంజి ప్రతిమేమో అను కున్నాను."

కోపంగా చూశాను.

"గోల్డు కంట్రోలు సంగతే జ్ఞాపకం రాక పోతేనా?!" అని నవ్వారు.

ఎంత నిష్కల్మషమైన నవ్వు! రూఢీ! ఆయన కా దీయన.

"ఎవరండీ, మీరు?" అన్నాను, ఉరమడానికి ప్రయత్నించి మెత్తబడిపోయి.

"ఒక ఆర్టిస్టుని" అన్నారు, నా పాదాల దగ్గర ఇసకలో చతికిలబడుతూ.

మంత్రముగ్ధఅయిన పాములా మెత్తగా జారి నేనూ కూర్చున్నాను.

"మీ రిక్క డేం చేస్తున్నారు?"

చెప్పాను.

"ఎంత అందమైన ఊళ్ళో పడ్డారండీ! విశాలమైన ఇసక ప్రదేశాలు, తోటలు. అమా యక ప్రజలతో గూడిన వంద గడపగల ఊరు. చూడండి. ఈ స్కెచ్ బుక్కంతా ఈ ప్రాంతపు బొమ్మలతో నింపేశాను" అని పుస్తకం చూపి స్తున్నారు.

కాని నా కా బొమ్మలను చూసే ఓపిక అప్పుడు లేదు. లోతుకుపోయిన కళ్ళతో, తిండి ఎరగక తిరిగిన వాలకంతో ఉన్న ఆయనను చూసేసరికి నా కోపం మాయమైంది.

"మా ఇంటికి వెళదాము, పదండి" అని దారి తీశాను.

• • •

"అంతే. ఇంకా పూర్తి చెయ్యలేదు" అంటూ కళ్ళు బరువుగా మూసుకుని గోడకు చేరబడ్డాను.

"తర్వాత ఎంచేత వ్రాయలేదు?" విశాలాక్షి స్వరంలో ఉత్కంఠ.

"ఒకటి: మధురానుభవాల స్మృతులు ఉక్కిరి బిక్కిరి చేశాయి. రెండు: వాటిని వ్రాద్దామన్నా భాష చాలదు. మూడు: తీరా వ్రాస్తే అది పెద్ద నవలయిపోతుంది. పోగా, పైన వ్రాసిన యథార్థ విషయాలకు కొంచెం కల్పన జోడించి ముగింపు అతికితే కథ తయారవుతుంది. ఆ పని తర్వాత."

"మీవారు తిరిగి వచ్చేక. అవునా? ఇంతకీ కథ కేం పేరు పెడుతున్నారు?"

"సింహాసనం—అని."

"ఓహో! ఆ ఆర్టిస్టు చక్రవర్తి అధివసించిన మీ హృదయం అని కాబోలు."

"పొండీ" అని సిగ్గుతో నేను చూడగానే నవ్వ సాగిం దావిడ.

"అధికార పదవి అని నా అభిప్రాయం. పదవుల్లో ఉన్నవారంతా కొంత ఊహాశక్తి, సుహృద్భావం ఉన్నవారయితే ఈ ప్రపంచం నందనవనం అయిపోతుందనే సూచనతో కథ ముగిస్తాను."

మరికొంతసేపు ఏవో అవీ ఇవీ మాట్లాడు కున్నాము.

"వెళ్ళొస్తానమ్మా" అంటూనే ఓ అర గంట గడిచాక నిజంగానే వెళ్ళడానికి లేచిందావిడ.

"ఆయన వస్తారు" అంటూ పిల్లవాణ్ణి ఎత్తు కుంది.

నాని గునుపు ప్రారంభించాడు.

భుజంమీదే ఊపుతున్నది.

ముఖాన బొట్టుపెట్టి సాగనంపాను. ★